విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 16 మే 2025 పేజీలు : 4 వెల : 2.00




## సరస్వతీ పుష్కరాల్లో త్రివేణి సంగమంలో

# సీఎం రేవంత్ రెడ్డి పుణ్య స్నానం




తెలంగాణాలోని కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో భాగంగా త్రివేణి సంగమంలో సీఎం రేవంత్ రెడ్డి పుణ్య స్నానం చేశారు. జ్ఞాన సరస్వతీ పుష్కరఘాట్ లో ఆయనతో పాటు మంత్రులు పొంగులేటి, పొన్నం, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పుష్కర స్నానం చేశారు.అంతకు ముందు జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు.సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభం కావడంతో తెలంగాణలోని కాళేశ్వర పుణ్యక్షేత్రంలోని త్రివేణి సంగమం పుష్కర శోభ సంతరించుకుంది. మే 15న ఉదయం తొగుట ఆశ్రమం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ సంకల్పంతో పుష్కర స్నానాలు ప్రారంభం అయ్యాయి. సరస్వతీ పుష్కరాలు మే 26 వరకు సాగనున్నాయి. కాళేశ్వరం వద్ద త్రివేణీ సంగమంలో పుష్కర స్నానం.. ముక్తీశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. భక్తుల రాకపోకల దృష్ట్యా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఈ ప్రాంతంలో మొదటిసారిగా సరస్వతి పుష్కరాలు జరుగుతున్నాయి. పుష్కరాల సమయంలో ప్రతి రోజూ దాదాపు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తారని అంచనా వేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి రోజూ సాయంత్రం 6.45 గంటల నుంచి 7.35 వరకు సరస్వతి నవరత్న మాల హారతి నిర్వహిస్తారు.అదనంగా, సాంస్కృతిక, కళాపరమైన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

# అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి



- రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు...
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...

ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విభిన్న అంశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దఫాలో 500 మంది ఉపాధ్యాయులకు ఈనెల 13 నుండి 17 వరకు శిక్షణ కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన బోధనాపరమైన బాధ్యతలే కాకుండా విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ విద్యార్థుల కోసం అనేక విభిన్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేలా చూస్తామని వివరించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు చదువుతోపాటు సంరక్షణ చర్యలను కూడా తెలియజేయవచ్చని, నేరాలు జరగకుండా అరికట్టవచ్చని సూచించారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ చెడుదోవ పట్టకుండా కాపాడాలని, వారిని నిత్యం పలకరిస్తూ విద్యార్థుల్లో అకస్మాత్తుగా కలిగే మార్పులను గమనించాలని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని కాపాడాలని, రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన పంటివి వారికి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోక్సో, యాంటీ డ్రగ్, ట్రాఫిక్, డిజిటల్ అరెస్ట్ వంటి విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అమెరికాలో నివసిస్తున్న


## భారతీయులు ఉక్కిరిబిక్కిరి




అమెరికాలో రిపబ్లిక్ పార్టీ కొత్తగా తీసుకురావాలని చూస్తున్న పన్ను చట్టం అమెరికాలో నివసిస్తున్న భారతీయులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మే 12న ప్రవేశపెట్టిన బిల్లులో యూఎస్ నుంచి ఇతరదేశాలకు అమెరికా పౌరసత్వం లేని వ్యక్తులు చేసే మనీ ట్రాన్సాక్షన్లపై 5 శాతం పన్ను విధించాలని నిర్ణయించబడింది. దీంతో అమెరికాలో తాత్కాలిక వర్క్ వీసాలు, స్టూడెంట్ వీసాలపై నివసిస్తున్న లక్షల మంది భారతీయులు ఆందోళన చెందుతున్నారు. భారతదేశంలోని తమ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు యూఎస్ నుంచి డబ్బు పంపేవారు ట్రంప్ కొత్త పన్నుతో అయోమయంలో ఉన్నారు.ఇదే క్రమంలో అమెరికా తీసుకొస్తున్న కొత్త పన్ను విధానంలో స్టాండర్ట్ డిడక్షన్, పిల్లల పన్ను క్రెడిట్ 2028 వరకు 2వేల 500 డాలర్లకు పెంచినట్లు వెల్లడైంది. ఇప్పటి వరకు అమెరికా ఇమ్మిగ్రెంట్లు తమ స్వదేశాలకు డబ్బు పంపటంపై ఎలాంటి పన్నులను విధించలేదు. కానీ ట్రంప్ ప్రస్తుతం విధిస్తున్న పన్ను అమెరికాకు బిలియన్ డాలర్ల మేర సంపదను తెచ్చిపెడుతుందని వీటిని బోర్డర్ సెక్యూరిటీ ప్రాజెక్టులకు వినియోగించాలని ట్రంప్ ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఇక భారతదేశం విషయానికి వస్తే ప్రతి ఏటా ప్రవాస భారతీయులు అమెరికాలో సంపాదించిన దాని నుంచి తమ ప్రియమైన వారికి, ఫ్యామిలీకి అక్షరాలా రూ.7 లక్షల కోట్ల వరకు పంపిస్తూ ఉంటారు. ట్రంప్ చర్యల కారణంగా ఇకపై ఇండియాకు అమెరికాలో నివసిస్తున్న భారతీయుల నుంచే వచ్చే డబ్బు తగ్గిపోతుందని అంచనా వేయబడింది. అమెరికా నుంచి పంపే ప్రతి రూ.లక్షలో రూ.5వేలు పన్ను రూపంలో కట్ అవనుంది. ఇది సొంత దేశాలకు డబ్బు పంపే ధోరణిని దెబ్బతీస్తుందని తెలుస్తోంది.

# బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ


## లబోదిబోమంటున్న బాధితులు




హైదరాబాద్ గచ్చిబౌలిలో ప్యూరోపాల్ క్రియేషన్ %ం% ఐటీ సోలుషన్స్ అనే సాఫ్ట్ వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది.ఉద్యోగాలిస్తామని దాదాపు 200 మంది నుంచి ఒక్కొక్కరి నుంచి రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు వసూలు చేసింది కంపెనీ. ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసింది యాజమాన్యం. కోచింగ్ ముగిసినా ఉద్యోగాలు రాకపోవడంతో నిలదీశారు . దీంతో గచ్చిబౌలిలో ఆఫీసును రాత్రికి రాత్రే ఖాళీ చేసి అక్కడి నుంచి ఉడాయించారు. గచ్చిబౌలిలోని కార్పొరేట్ ఆఫీస్ కి వెళ్లి చూస్తే అక్కడ ఎలాంటి ఆఫీస్ లేకపోవడంతో బాధితులు మోసపోయామని తెలుసుకున్నారు. డబ్బులు వసూలు చేసిన ఐటీ కంపెనీ బోర్డు తిప్పేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తో కలిసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు బాధితులు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA






| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు...



**ఇల్లంతకుంట మే 15 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బస్టాండ్ ఆవరణలో గురువారం రోజున పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు హాజరై కేక్ కట్ చేసి రసమయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం సిద్ధం వేణు మాట్లాడుతూ దేశంలో చాలామంది నాయకులు రాజకీయం చేస్తూ ఉంటారు కానీ కొందరు మాత్రమే ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రజలతో కలిసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా జీవిస్తుంటారని అన్నారు. ఈ కోవకే రసమయి అన్న చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్,మాజీ సర్పంచ్ లు కెవిఎన్ రెడ్డి,ఉడుతల వెంకన్న,కిషన్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు,అనంతారం మాజీ సర్పంచ్ బొల్లం వెంకటేశం,సావనపెల్లి అనిల్,మాజీ ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు షాదుల్,మీసరగండ్ల అనిల్ కుమార్,ల్యాగల బాగయ్య,బాబుసింగ్,ప్రశాంత్ బాలకిషన్,రఘు,వొల్లల నర్సయ్య,నాయికి భాస్కర్,బొప్ప శ్రీనివాస్,దమ్మని మధు,ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**-జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్...**

**వెంకటాపురం మే 15 మనవార్త**
వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బంద లక్ష్మి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు,25 కేజీల రైస్ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సొలం సతీష్, బంద రాములు,పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సందీప్, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్,, బట్ట పురుషోత్తం,బట్ట చిరంజీవి,మాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొని అభినందించారు.

## 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల విద్యార్థుల ప్రభంజనం




**శేరిలింగంపల్లి, మే 15 (వాన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి ప్రభుత్వం విడుదల చేసిన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ యు. వాణి మాట్లాడుతూ తమ విద్యార్థులైన జి.ప్రణయ్ రెడ్డి 493/500, యస్.నికుంజ్ విశాల్ 493/500, ఆథినాథ్ జె నాయర్ 492/500, కె. నిషాంత్ 491/500, చింతా నిష్ఠా 491/500, మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారని తెలిపారు. ఇదేవిధంగా 489 మార్కులు ఒక్కరికి, 488 మార్కులు ఏడు మంది విద్యార్థులకు, 487 మార్కులు తొమ్మిది మంది విద్యార్థులకు, 486 మార్కులు పదిమంది విద్యార్థులకు,ఇలా 470 మార్కుల పైన 34 మంది విద్యార్థులు సాధించారని, పాఠశాల యావరేజ్ మార్కు 437/500, మ్యాథమెటిక్స్ మరియు హిందీ సబ్జెక్టులలో వందకి వంద మార్కులు కూడా విద్యార్థులు సాధించాలని తెలిపారు. వీటితో పాటుగా 100 శాతం పాస్ పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించి మరో మారు తమ సత్తా చాటారనీ, అందుకుగాను విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆమె పాఠశాలకు ఆహ్వానించి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ తన పిల్లలను అన్ని రకాలుగా తీర్చిదిద్ది, ఇంత మంచి రిజల్ట్స్ సాధించేలా చేసిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు . శ్రీ చైతన్య యాజమాన్యం వారు ఈ అద్భుతమైన రిజల్ట్స్ సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

# ప్యాసింజర్ రైలులో మంటలు...



**-ప్రమాదానికి గల కారణం రైలు కింద చెలరేగిన మంటలే...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మిర్యాలగూడ నుంచి కాచిగూడ వెళ్లే డెమో ప్యాసింజర్ రైలులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మిర్యాలగూడ నుంచి కాచిగూడ వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అప్రమత్తమైన లోకో పైలెట్ వెంటనే రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో నిలిపివేశాడు. ఇట్టి విషయాన్ని వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించాడు. రైలు లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే రైలు దిగి బయటికి పరుగులెత్తారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రైల్వే సిబ్బంది తెలిపింది. కాగా , ప్రమాదానికి కారణం రైలు కింద చిన్నగా చెలరేగిన మంటలే నని రైల్వే అధికారులు తెలిపారు.

## రెవెన్యూ, హౌసింగ్ పి.ఆర్ శాఖ మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు..



**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**-రేపు 16న రుద్రంగిలో పర్యటించనున్న మంత్రుల బృందం...**
**-రెవెన్యూ, బీసీ శాఖ మంత్రుల పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం...**

**వేములవాడ , మే 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రెవెన్యూ, హౌసింగ్ ఐ%డ%పి.ఆర్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి చేయాల్సిన ఏర్పాట్ల పై విప్ గురువారం రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,లి భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి చట్టం ముందస్తుగా 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహించామని, ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఒక మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గతంలో ప్రభుత్వ భూములు వ్యవసాయ చేస్తున్న పేదలకు, దళితులు గిరిజనులకు అసైన్డ్ పట్టాలు, పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. గత ధరణి చట్టం సమయంలో అసైన్మెంట్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ధరణి వ్యవస్థతో పేదలకు అనేక ఇబ్బందులు వచ్చాయని, సమస్యల పరిష్కారానికి రూల్స్ తీసుకుని రాలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా భూ భారతి చట్టం రూల్స్ తో సహా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సూచించారు. రెవెన్యూ సదస్సుల వద్ద పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ మొదలగు ఏర్పాట్లను ఎంపీడీవో పకడ్బందీగా పూర్తి చేయాలని, హెలిపాడ్ వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, టెంట్, కుర్చీలు , సభా వేదిక వంటి ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారి పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అంబులెన్స్ అందుబాటులో పెట్టాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశం వద్ద ఫైర్ ఇంజన్ అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించే కార్యక్రమ ఇంటి స్థలాలు, హెలిపాడ్, బహిరంగ సభా వేదిక, రెవెన్యూ సదస్సులు జరిగే సభ వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి సహాయ కేంద్రం వంటివి పరిశీలించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.రాధాబాయ్ , రుద్రంగి తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఈఈ ఆర్ %డ% బీ వెంకట రమణయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి సర్కిల్ జోనల్ కమిషనర్ ని కలిసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, మే 15 (వాన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టి భోర్కాడే హేమంత్ ఐఏఎస్ ని వారి జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ వెంకటేష్ ముదిరాజ్ అనంతరం జోనల్ కమిషనర్ కి నియోజకవర్గంలోని సమస్యలపై వివరించడం జరిగింది సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కారం చేసే విధంగా ముందుకు సాగుతామని జోనల్ కమిషనర్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జమ్మయ్య, ఏ.అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు..



**-మే 20 లోపు లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు సమర్పించాలి...**
**-రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్...**

**వేములవాడ , మే 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ,లిసిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు ఫార్వర్డ్ చేశామని , 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామని అన్నారు. బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్క్రూట్ ని పూర్తి చేశాయని తెలిపారు. గంభీర్ రావు పేట మండలంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతుందని, పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని, ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోసగిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎల్ డి ఎం మల్లికార్జున్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎం.పి.డి.ఓ.లు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



**-చిన్న శంకరంపేట...**

**మే 15 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం దరిపల్లి గ్రామంలో ఈనెల 9వ తేదీ నుండి నిర్వహిస్తున్న బీరప్ప కామరతి దేవాలయ జాతర ఉత్సవాలలో భాగంగా నేడు నిర్వహిస్తున్న ఉత్సవాలకు మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు, ఆయనకు కురుమ సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలు నిర్మించడంతో భక్తి భావన పెరగడం జరుగుతుందని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో దేవాలయం నిర్మించడం చాలా సంతోషకరమని భక్తులు దేవాలయాలకు వచ్చి పూజలు నిర్వహిస్తే మానసికంగా సంతోషకరంగా ఉంటామని ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెరగాలని ఆయన అన్నారు, దేవాలయంలో అనునిత్యం ధూపదీప నైవేద్యాలతో పూజలు నిర్వహించాలని,బీరప్ప స్వామి కృప కటాక్షాలతో గ్రామంతో పాటు మెదక్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కూడా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉంటూ వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు బాగుండాలని ఆయన స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కల్వకుంట్ల సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, పాండు,లక్ష్మణ్, సుధాకర్ నాయక్, పడాల శ్రీనివాస్, రమేష్,గోపాల్ నాయక్, సంగు స్వామి,ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల రక్షణ, భద్రత అందరి బాధ్యత..



**-డీఆర్డీఓ శేషాద్రి,ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం...**

**వేములవాడ , మే 15 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)** గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పడానికి రేయింబవళ్ళు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్డీఓ శేషాద్రి పేర్కొన్నారు. యూనిసెఫ్ - స్వచభారత్ సమన్వయంతో పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవంలి అనే అంశంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని ఆయా మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, డీఆర్డీఓ శేషాద్రి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, సేంద్రీయ ఎరువు తయారీ, తదితర అంశాలపై పనిచేస్తున్న పారిశుధ్య కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు.పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, ఇష్టమైన రీతిలో పని చేసేందుకు సరైన వాతావరణం ఏర్పాటు చేయాలని యూనిసెఫ్ శిక్షకుడు ఫణీంద్ర తెలిపారు.పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, రక్షణ కవచాలు ఇచ్చి వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో కార్మికుల, వారి కుటుంబ సభ్యుల భద్రతకు చేయూత ఇస్తుందని యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి తెలిపారు.ప్రతి ఇంటి స్థాయిలో తడి, పొడి చెత్త వేరు, కంపోస్ట్ షెడ్ల వినియోగం, ఎరువు తయారీ, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ శిక్షకుడు రమేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో సామూహిక ఇంకుడు గుంతలు, పైప్ కంపోస్ట్ పద్ధతులు, విజయగాథల పై సిరిసిల్ల స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ సురేష్ తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లాలోని పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఎస్బీఎం కన్సల్టెంట్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రసమయి జన్మదినం సందర్భంగా సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు



**-బీఆర్ఎస్ యువ నాయకుడు గూళ్ల రమేష్..**

**శంకరపట్నం:మే15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదినం సందర్భంగా శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు గూళ్ల రమేష్ గురువారం హుజురాబాద్ లోని సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రియతమ నాయకుడు రసమయి బాలకిషన్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న రమేష్ ఈ మధ్యకాలంలో గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయన వెంట కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కనకం భాస్కర్,బండి శంకర్,కనకం నాగయ్య ఉన్నారు.

## నిషేధిత డ్రగ్స్ తరలిస్తున్న నింధితున్ని అరెస్టు చేసిన పోలీసులు




**జహీరాబాద్, మే 15 (మన వార్తా):** నిషేధిత డ్రగ్స్ ను తరలిస్తున్న నింధితున్ని అరెస్టు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం నమ్మదగిన సమాచారం మేరకు బైపాస్ రోడ్డు ఇంద్ర ప్రస్థానం వద్ద పూణే నుంచి జహీరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును తనిఖీ చేశారు. బస్సులో అనుమానిత వ్యక్తి ని తనిఖీ చేయగా అతని వద్ద నిషేధిత డ్రగ్ ఆల్ఫాజోలం ఉన్నట్లు గమనించారు. అట్టి వ్యక్తిని విచారించగా అతని పేరు విశ్వనాథ్ నివాసం దౌండ్ పూనే, మహారాష్ట్ర అని తెలిపాడు. అతడు రెండు ప్యాకెట్లలో సుమారు 750 గ్రాముల నిషేధిత ఆల్ఫాజోలం జహీరాబాద్ లో మిద్దె స్వామిగౌడ్ అనే వ్యక్తికి అమ్మడానికి వచ్చినానని పేర్కొన్నాడు. అతని వద్ద ఉన్న డ్రగ్స్ ను, శాంసంగ్ మొబైల్, రియల్మీ మొబైల్ ను పోలీసులు స్వాధీనం పరచుకున్నారు. అనంతరం ఆల్ఫాజోలం ను కొనడానికి వచ్చిన స్వామి గౌడ్ అనే వ్యక్తిని పట్టుకుని ఆతని వద్ద ఉన్న 7 లక్షల 50 వేల రూపాయలు, ఒక శాంసంగ్ మొబైల్, క్రెటా కార్ ను స్వాధీనపరుచుకుని, సుమోటో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు మృతి



**-చిన్న శంకరంపేట...**

**మే 15 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** ఆర్థిక ఇబ్బందులు తాళలేక చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో రైతు సత్యనారాయణ ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది దీంతో గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది, శాలిపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ(40) ఆర్థిక ఇబ్బందులు తాళలేక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో సమాచారం ఇవ్వడంతో చిన్న శంకరంపేట పోలీసులు సంఘటన స్థానాన్ని చేరుకొని విచారణ చేపట్టారు, ఎస్ఐ నారాయణగూడ తగిలిన వివరాలు ప్రకారం మృతుడు సత్యనారాయణకు భార్య కృష్ణవేణి తో పాటు ప్రవీణ్ రాకేష్ ఇద్దరు పిల్లలు ఉన్నారు, సత్యనారాయణ మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి, సత్యనారాయణ గత సంవత్సరం నుండి మేడ్చల్లో నివసిస్తున్నాడు, గతంలో దుబాయ్ వెళ్ళడానికి అప్పులు చేయడం జరిగిందని తనకున్న వ్యవసాయ భూమిని తాకట్టుపెట్టి అప్పులు తీరుస్తానని చెప్పి మేడ్చల్ నుండి ఈనెల 14వ తేదీన తన స్వగ్రామమైన శాలిపేటకు వచ్చాడు అదేరోజు రాత్రి పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడని భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు,

## నేడు జరిగే సీపీఐ 5వ మహాసభను విజయవంతం చేయాలి..




**-మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య...**

**శంకరపట్నం:మే15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలో నేడు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 5వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపునిచ్చారు.ఈ మహాసభలకు కామ్రేడ్ మర్రి వెంకటస్వామి,కామ్రేడ్ బోయిని అశోక్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు.అన్ని గ్రామాల నుండి ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు, హమాలీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,ఆటో యూనియన్ నాయకులు,కార్మికులు,విద్యార్థులు, యువజన,మహిళా,రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని సీపీఐ మహాసభను జయప్రదం చేయాలని పిట్టల సమ్మయ్య కోరారు.మహాసభ అనంతరం మధ్యాహ్న భోజనం ఉంటుందని కూడా ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో బొజ్జ సదానందం,గోదారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## వర్షాకాలానికి ముందే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య..**

**హనుమకొండ మే15(మనవార్త ప్రతినిది):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా వర్షాలు పడక ముందే పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పుడు వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి,ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి, ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఇదే మండలంలోని వీర నారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు,ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని,ఎప్పటి వరకు పూర్తి చేస్తారని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు.అదేవిధంగా గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని,ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా,ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టని ఇండ్లను ఎప్పటినుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు.అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## నేరస్థులను పట్టుకొవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం పాత్ర కీలకం



**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్...**

**వరంగల్ మే15(మనవార్త ప్రతినిధి):** సంఘటన జరిగిన ప్రదేశంలో నేరస్థుల అనవాళ్ళను గుర్తించి వారిని పట్టుకొవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకంగా పనిచేస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఫింగర్ ప్రింట్ విభాగం మంజూరు చేసిన అత్యాధునిక పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ సిబ్బందికి గురువారం అందజేశారు. దేశంలోనే తోలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం అధ్వర్యంలో నూతనంగా ఆటోమెటెడ్ మల్టీమోడల్ ఫ్రింగర్ ప్రింట్ ఐడెంటీఫికేషన్ సిస్టం పరిజ్ఞానాన్ని వినియోగించుకోని వ్రేలి ముద్రలతో పాటు నిందితులకు సంబందించిన కంటి కనుపాపలు, ముఖాలతో పాటు పాదముద్రలను సేకరించి నూతన పరిజ్ఞానం ద్వారా వీటిని భద్రపర్చడం జరుగుతుంది. ఇందుకొసం ఫింగర్ ప్రింట్ విభాగం మొదట విడతగా తొమ్మిది పోలీసు స్టేషన్లకు జారీచేసిన పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ నూతన టెక్నాలజీ వినియోగంపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా నూతనంగా అందుబాటులోకి తీసుకవచ్చిన టెక్నాలజీని వినియోగించడంలో అధికారులు, సిబ్బంది నిష్ణాతులు కావాలని, స్టేషన్ అధికారులు సేకరించిన సమచారం ద్వారా నిందితులను గుర్తించడం చాలా సులభమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమినరేట్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు రాజ్‌కుమార్,శ్రీధర్, రాజశేఖర్ పాల్గోన్నారు.

## స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తిరుప్పావడ సేవ....



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. ఆ సమయంలో సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. అనంతరం కర్పూర మంగళ హారతులను సమర్పించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణా భరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారుఅనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల బవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ మే 15(మనవార్త ప్రతినిధి):**గురువారం బల్దియా పరిధి 27 వ డివిజన్ కృష్ణ కాలనీ లో సిఎస్ ఆర్ నిధుల తో అరవిందో ఫార్మా కంపెనీ వారి సహకారం తో 5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికల) భవనానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కార్పొరేటర్ లు చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి, అరబిందో ఫార్మా డైరెక్టర్ సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**శంకరపట్నం:మే15(మనవార్తప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో విద్యుత్ షాక్ తో గురువారం పాడి గేదే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.గద్దపాక గ్రామానికి చెందిన జక్కుల రాజు గురువారం పాలిచ్చే పాడి గేదెను వ్యవసాయ పొలంలో మేపుతుండగా విద్యుత్ తీగలు తెగి గేదెపై పడడంతో అక్కడికక్కడే మృత్యువాత చెందింది.ప్రభుత్వం పాడి గేదెకు పరిహారం అందించాలని భాధిత రైతు జక్కుల రాజు కోరారు.

## గ్యాస్ వాడకం దారులకు నాణ్యమైన సేవలు అందించాలి..




**-లి పి.వి.మదన్ మోహన్...**

**జమ్మికుంట/ హుజూరాబాద్, మే 15( మన వార్త ప్రతినిధి):**
వంట గ్యాస్ వాడకందారులకు నాణ్యమైన సేవలు అందించినప్పుడే ఆ గ్యాస్ వాడకందారు సంస్థతో వ్యాపార అనుబంధాన్ని కొనసాగిస్తాడని అంబుజా గ్యాస్ ఏజన్సీస్ మేనేజింగ్ పార్టనర్ ,తెలంగాణ గ్యాస్ డీలర్ల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పి.వి.మదన్ మోహన్ అభిప్రాయపడ్డారు.హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ ప్రాంగణంలో గురువారం జరిగిన 36వ వార్షికోత్సవ సమావేశంలో సంస్థ మరింత స్థిరంగా ముందుకు సాగడానకి దిశా నిర్దేశం చేశారు.1989 మే పదిహేనున అతి స్వల్ప గ్యాస్ కస్టమర్లతో ప్రారంభమైన సంస్థ మూడు పుష్కరాల కాలంలో సుమారు ఇరవై ఆరువేల ఇండేన్ కస్టమర్లకు సేవలందించే స్థాయికి చేరిందని పేర్కొన్నారు.విభిన్న మనస్తత్వం కల కస్టమర్లు యల్పీజి యానంలో ఏలాంటి సమస్యలు లేకుండా ముందకు సాగాలో నేర్పిందని తెలిపారు.ముప్పై ఆరు సంవత్సరాల వ్యాపార వ్యాపార రంగాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఈ ప్రాంత ప్రజల తోడ్పాటు ఎంతో వుందని తెలిపారు.వంట గ్యాస్ ప్రమాదాలు జరుగకుండా సిలిండర్ డెలివరి చేసేముందు కొన్ని నియమాలు పాటించాలని పిడిసి ముందస్తు తనికీ నిర్వహించడం గమనించ వచ్చని తెలిపారు.గత ఎప్రిల్ నుండి డిసెంబరు వరకు ప్రభుత్వ పిలుపు మేరకు నిర్వహించిన బేసిక్ సేఫ్టీ చెక్ ప్రాథమిక భద్రతా తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి సిలిండర్ వాడేవిధానం,లీకేజి సమయంలో టోల్ ఫ్రీ నంబర్ 1906 డయల్ చేయడం లాంటి అనేక విషయాలపై అవగాహన కల్పించామని చెప్పారు.కస్టమర్లు తమ గ్యాస్ రాయితీ పొందేందుకు ఈకేవైసి విధిగా చేసుకోవాలని,నాణ్యమైన రబ్బరు ట్యబులు వాడకపోతే ప్రమాద భీమా రాదని తెలిపారు.ఆయిల్ కంపనీలు ఐదు సంవత్సరాల కాలానికి వచ్చే సురక్ష రబ్బరు ట్యూబులు అందుబాటులోకి తెచ్చాయనివాటిని వాడాలని కోరారు.కాలం చెల్లిన రబ్బరు ట్యూబ్ వాడేవారి వివరాలు బిల్లుపై పొందుపరచడం జరిగిందని అదేవిధంగా ఈ కేవైసి డ్యూ వివరాలను కూడా అందిస్తున్నామని తెలిపారు.కస్టమర్లు ఓటిపి చెబితే మాత్రమే సిలిండర్ అందించే విధానం అమలులో వుందని తెలుపుతూ రీఫిల్ కొరకు వాట్సప్ నంబరు 8454955555 ఉపయోగించాలని సూచించారు. గ్యాస్ ప్రమాదాలు జరుగకుండా వుండేందుకు కస్టమర్లు జాగ్రత్తగా వుండాలని వంట పని కాగానే స్టౌ రెగ్యులేటర్ నాబులు ఆఫ్ చేయాలని,వంట గ్యాస్ ప్లాట్ ఫాం కలిగివుండాలని,గాలి బయటికి వెళ్లే వీలుగా వెంటిలేషన్ వుండాలని,మండడానకి ఆస్కారం వున్న వస్తువులు వంటగదిలో వుండరాదని తెలిపారు.మనం పొందే 14.2 కిలోల సిలిండర్ బహిరంగ మార్కెట్లో 1400 కన్న ఎక్కువగా వుంటుందని కాని ప్రజలపై ఆర్థిక భారం వుండకూడదని రూ ,920 కి అందిస్తున్నాయి. కాబట్టి సిలిండర్ అవసరాన్ని బట్టి వాడాలని మదన్ మోహన్ కోరారు. ఈ సంద్రణంగా కేట్ కట్ చేసి మిఠాయిలు అందచేసారు.సిబ్బందిని కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ కస్టమర్లు గోపాల్ రెడ్డి,కరాటే రమేశ్,సుధాకర్ రెడ్డి స్టాఫ్ పవన్,శరత్,భరత్,భరత్ రెడ్డి,సరిత సీనియర్ డెలివరీ సిబ్బంది కనుకయ్య,భాస్కర్,సురేశ్,ప్రభు,దావీదు,ప్రశాంత్,కుమార్,సాగర్,నర్సయ్య,రాంబాబు,సీను,రాజు,హరీశ్,కుమలాకర్,అనీల్,సురేశ్,ప్రేమ్ చిన్న,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులలో మోసాలు...



**ఇచ్చేది 6 కిలోలు..వచ్చేది 5 కిలోలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వ పథకాల్లో భాగంగా పంపిణీ చేయాల్సిన బియ్యంలో భారీ మోసం జరుగుతుంది. తక్కువ బియ్యం ఇచ్చిన రికార్డులు మాత్రం మొత్తం బియ్యం ఇచ్చినట్లు నమోదు. తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఇవ్వాల్సిన బియ్యంలో భారీ అవకతవకలు జరుగుతున్నట్లు సమాచారం. ఎలక్ట్రానిక్ తూకంలో గోదాం నుండి వచ్చిన బస్తాలతో తూకం వేయడంతో అసలు మోసం బయటపడింది. అంటే రేషన్ కార్డులో నలుగురు ఉంటే 24 కిలోల బియ్యం రావాలి..కానీ లబ్ధిదారులకు 16 నుండి 18 కిలోలు మాత్రమే వస్తున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకిలా వస్తున్నాయని డీలర్ ను అడిగితే బెదిరింపులకు దిగుతూ..నేను తలుచుకుంటే మీకు కార్డు లేకుండా చేస్తా అంటూ కార్డుదారులను బెదిరిస్తున్నట్లు తెల్ల రేషన్ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న రేషన్ పథకం అనేక కుటుంబాలకు జీవనాధారంగా మారింది. కానీ కొన్ని ప్రాంతాలలో ఈ పథకం అమలు నోచుకోకుండా భిన్నంగా అవినీతి అక్రమాల ముసుగులో నడుస్తుండడం ప్రజల్లో ఆవేదనకు దారితీస్తుంది.మోసం ఎలా జరుగుతుంది..?ప్రభుత్వం అందించే ఫ్రీ లేదా సబ్సిడీ ధర రేషన్ బియ్యం పూర్తిగా ఇవ్వకుండా కొంత భాగం డీలర్లు దాచి ప్రైవేట్ మార్కెట్ కి అమ్మే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం తక్కువగా ఇవ్వడం ద్వారా మిగిలిన భాగం బియ్యాన్ని సదరు డీలర్ అక్రమంగా విక్రయించబడి ప్రైవేటుగా లాభం పొందుతున్నారు. ప్రజలు అంగీకరించకపోతే , అధికార రికార్డులలో తప్పుడు నమోదు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. న్యాయం అడిగితే బెదిరింపులు..?మాకు అధికారికంగా రావాల్సిన బియ్యం ఇవ్వాల్సింది ఉండగా , సదరు డీలర్ అలా ఇవ్వకుండా తూకంలో తగ్గించి మాత్రమే ఇస్తున్నాడు అంటూ సదరు రేషన్ కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా మా యొక్క కుటుంబానికే కాకుండా రేషన్ షాప్ నెంబర్ కు సంబంధించి చాలామంది కుటుంబాలకు ఇలానే చేస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కసారి కాకుండా ప్రతినెల ఇదే జరుగుతుంది. చాలామంది అడగకుండానే భయంతో కోరుకుంటున్నారు అని తెలుస్తుంది. ఎలక్ట్రానిక్ తూకంపై గోని సంచి వేస్తూ దానిపైనే బియ్యాన్ని జోకడం మీకు ఇంతే వస్తాయంటూ బెదిరించడం జరుగుతుందన్నారు. డీలర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..?ఈ రకం మోసాలు ఎక్సెన్సియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రివెంజన్ ఆఫ్ కరప్షన్ యాక్టు ప్రకారం శిక్షార్హం. రేషన్ సరుకుల గిరాకీ అక్రమ మార్గాలలో డైవర్షన్ చేస్తే సదరు డీలర్ లైసెన్స్ రద్దుచేసి జరిమానాలు , అరెస్టు వరకు జరిగే అవకాశం ఉంది. కానీ సదరు ఇంచార్జ్ డీలర్ పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## ఎంపీడీఓ కు సమ్మె నోటీసు..




**జమ్మికుంట, మే 15( మన వార్త ప్రతినిధి):**
ఈ నెల 20వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండలంలోని కార్మికులందరూ సార్వత్రిక సమ్మెలో పాల్గొంటారనితెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారంఎంపీడీవో బిమేష్ కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి, దేశంలోని కార్మిక వర్గానికి నష్టం చేసే విధంగా, కేంద్ర ప్రభుత్వం చట్టాల సవరణ చేస్తుందని చెప్పారు.దీనిని కార్మిక సంఘాలు అన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే అంతవరకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండిగా రవీందర్రావు,యూనియన్ మండల కార్యదర్శ లద్దు నూరి కుమార్, మండల కోశాధికారి మేక మల్ల రాము, కమిటీ సభ్యులు, రాజయ్య, సంపత్, తిరుపతి, రవి, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు

- ◆ ఆలయ శిల్ప సంపదకు ముగ్ధులై కోలాటం ఆడిన ప్రపంచ సుందరిమణులు...
- ◆ ప్రపంచ సుందరీమణులకు స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ దంపతులు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ఆలయ శిల్ప సంపదకు ముగ్ధులై కోలాటం పాటలకు పరవశించి కోలాటం ఆడిన ప్రపంచ సుందరిమణులు.గురువారం రోజు 9 దేశాలకు చెందిన ప్రపంచ సుందరి పోటీ దారులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. తెలుగువారి కట్టు , బొట్లకు ఏమాత్రం తీసుపోని విధంగా లంగా వోణీలు , చీరకట్లతో సంప్రదాయబద్ధంగా సాయంత్రం ఐదు గంటలకు ఆలయానికి చేరుకోగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆలయ అధికారులు ప్రపంచ సుందరి మణులను సాదరంగా ఆహ్వానించారు. ప్రోటోకాల్ అతిథి గృహంలో ప్రొజెక్టర్ ద్వారా ఆలయ విశిష్టతను ఆలయ వైస్ చైర్మన్ కిషన్ రావు ప్రపంచ సుందరీ మణులకు వివరించారు. అనంతరం సుందరీ మణులను ఆలయ సందర్శనకు ఆలయంలోకి తీసుకువెళ్లారు. అఖండ దీప మండపం వద్ద ప్రపంచ సుందరిమణులు దీపారాధన చేశారు. కోలాటం , సాంప్రదాయ భజన శాస్త్రీయ నృత్యాల మధ్య తూర్పు రాజగోపురం చేరుకొని ఆలయం ఆగ్నేయ మూలలో ఫోటో షూట్ లో పాల్గొన్నారు. తూర్పు మహాగోపురం వద్ద వేద పండితులు స్వాగతం పలుకగా త్రితల రాజ గోపురం , ఆంజనేయస్వామి గుడి , ధ్వజస్తంభం ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ప్రపంచ సుందరీ మణులు. ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదం తోపాటు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ప్రతిమ నమూనాతో సిద్ధం చేసిన జ్ఞాపికలను ప్రపంచ సుందరీమణులకు అందజేసారు.




ఆలయ శిల్పకళ కు ముద్దు లైన ప్రపంచ సుందరిమణులు మంత్రముగ్దులై ఆలయ శిల్పకళా సంపద కనపడేలా ఫోటోలు దిగారు. కోలాటం పాటలతో యువతులు నృత్యాలు చేయగా వాటిని చూసి మైమరిచిపోయిన ప్రపంచ సుందరీమణులు కోలాట కర్రలు తీసుకుని కోలాటం పాటలకు లయబద్ధంగా కోలలు కలుపుతూ చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. అనంతరం అందరిని పలకరిస్తున్నట్టుగా చేతులు ఊపుతూ చిరునవ్వులు చిందిస్తూ ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాలలో ఆసీనులై ప్రోటోకాల్ వసతి గృహం వరకు చేరుకుని వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బస్సులలో తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి , ఆర్డిఓ కృష్ణారెడ్డి , పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.